


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 07 ఆగస్టు 2025 - పేజీలు 8


## పిడి యాక్టు లేవి.?

- చిలకలూరిపేట శీనయ్య సిత్రాలు
- వ్యాపారంగా మారిన దందా
- పట్టు లేని 6 ఏ కేసుల నుండి తప్పించుకుంటున్న ఘనులు
- బియ్యం అక్రమ రవాణా ఆపేదెవరు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు.

# మా దందా మాదే...

# ఎవరైతే మాకేంటి..!




పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట నియోజకవర్గంలో సీనయ్యతో పాటు మండలం మరికొందరు ముఠాగా ఏర్పడి రేషన్ బియ్యం అక్రమాలకు పేట నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చారు. చిలకలూరిపేటకు చెందిన కు చెందిన సీనయ్యతో పాటు మరో ముగ్గురు తెలుగుదేశం నేతలు అక్రమార్కుడి అవతారం ఎత్తి చిలకలూరిపేట తో పాటు ఎడ్లపాడు, నాదెండ్ల నుండి, పల్నాడు జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి, దీంతోపాటు. నియోజకవర్గాలలోని అన్ని గ్రామాల నుంచి రేషన్ బియ్యం వక్ర మార్గంలో సేకరించి అక్రమంగా పేద ప్రజల పొట్ట ఈ అక్రమ బియ్యం వ్యాపారంతో కోట్ల రూపాయలు కూడా రెవెన్యూ, విజిలెన్స్, పౌరసరఫరాలు, పోలీస్ శాఖ అధికారులకు భారీగా ఎరవేసి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తన గోడౌనుకు తరలించి అక్కడి నుంచి పోర్టులకు పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నాడు.



.. 3లో

## నైపుణ్యాలతోనే నూతన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం




- గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి నారా లోకేష్
- భవిష్యత్ కోసం నైపుణ్యాలే ఆధారం
- సెప్టెంబర్ 1న నైపుణ్య పోర్టల్ ఆవిష్కరణ
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కృషి
- ప్రతి వంద కి.మీకి ఓ పరిశ్రమల క్లస్టర్
- సీబీజీ, క్యాంటమ్ వ్యాలీ, ఫార్మా ప్రత్యేక హబ్‌లతో రాష్ట్ర అభివృద్ధికి ఊతం
- కియా మాదిరిగానే గ్రామీణ మహిళలకు ఉద్యోగాలు

**సూర్య, ఏపీ స్టేట్ బ్యూరో :** నైపుణ్యం ఉన్న యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు నిలిచివుంటాయి. అందుకే ప్రతి యువకుడూ తాను ఉన్న స్థాయిలోనే కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో గురువారం నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా సోలార్ విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్

మిగతా 3లో..

## పల్నాడు జిల్లాలో కీలక మార్పులు



# కొత్త మద్యం పాలసీ

**పల్నాడు జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఏపీ క్యాబినెట్ కొత్త మద్యం పాలసీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం కొత్త బార్ పాలసీని 2025 సెప్టెంబర్ 1 నుంచి అమలు చేయనుంది. ఈ పాలసీ ఆదాయ సమీకరణ కంటే ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ, తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉన్న మద్యం విక్రయాలను ప్రోత్సహించడం, నాణ్యతా ప్రమాణాలను కఠినతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల ఆధారంగా రూపొందిన ఈ విధానం పేద కుటుంబాలను రక్షించడం, అక్రమ మద్యం వ్యాపారాన్ని నిర్మూలించడం, పారదర్శకతను పెంపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించింది.

**పల్నాడు జిల్లాలో ఈ పాలసీ అమలు**

మద్యం షాపులు మరియు బార్ అండ్ రెస్టారెంట్ల సంఖ్య, నియంత్రణలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. 2024-26 ఎక్సైజ్ పాలసీ ప్రకారం పల్నాడు జిల్లాలో 130 మద్యం షాపులకు లైసెన్సులు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 షాపులలో ఇది ఒక గణనీయమైన సంఖ్య. ఈ షాపులు అక్టోబర్ 16, 2024 నుంచి పనిచేయడం ప్రారంభించాయి, ఇందులో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల్లోని మేజర్ పంచాయతీలలో ఉన్నాయి. అయితే జిల్లాలో సుమారు 53 బార్ అండ్ రెస్టారెంట్లు పనిచేస్తున్నట్లు అంచనా ఉంది. ఈ సంఖ్య గత

మిగతా 3లో..

# తల్లి పాలు బిడ్డకు పౌష్టికాహారం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమైన పౌష్టిక ఆహారం అని జేఎంజే మహిళా కళాశాల హెూమ్ సైన్స్ విభాగాధిపతి పి. హేమలత అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక 23వ వార్డులో అంగనవాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెూమ్ సైన్స్ అధ్యాపకురాలు కె. స్రవంతితో కలిసి ఆమె పాల్గొన్నారు. తల్లిపాల ఆవశ్యకతను గురించి తల్లిపాల వలన కలిగే ప్రయోజనాల గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ తల్లిపాలు వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఓం సైన్స్ అధ్యాపకురాలు స్రవంతి మాట్లాడుతూ తల్లిపాలు త్రాగిన బిడ్డలు చురుకుదనంగా ఉంటారని, తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వై నాగమణి, మహిళ కార్యదర్శులు, అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి




**తెనాలి, మేజర్న్యూస్ :** గత రెండేళ్లుగా పేరుకుపోయిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెనాలి తాలూకా యూనిట్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిన రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగుల బకాయిలు చెల్లింపుకై నూతన విధానాన్ని అవలంబించాలని కోరారు. అలాగే పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని సూచించారు. కార్యక్రమంలో తాలూకా యూనిట్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కారుమూరు కమల కుమారి, దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి, ఉపాధ్యక్షులు దీపాల శ్రీనివాసరావు, దగ్గుబాటి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు ఇవ్వకుండా భాష్యం ఉద్యోగుల వేధింపులు

**గుంటూరు :** చంద్రమౌళి నగర్లోని భాష్యం విశ్వకర్మ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. భాష్యం విద్యాసంస్థలో పని చేసే ఉద్యోగి కుమార్ సంబంధిత విద్యార్థి తల్లిదండ్రుల వద్ద కొంత డబ్బులు తీసుకుని ఇంతవరకూ విద్యాసంస్థలకు చెల్లించలేదు. ఆ విద్యార్థి ప్రస్తుతం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంజనీరింగ్ కాలేజీ వారు సర్టిఫికెట్ల కోసం రోజూ విద్యార్థిని అడుగుతున్నారు. ఈ విషయం భాష్యం కాలేజీ డీన్కు, ఉద్యోగికి చెప్పినా తాత్సారం చేస్తున్నారు. దీంతో ఆ విద్యార్థి, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. విద్యార్థి సర్టిఫికెట్లు లేనిదే కాలేజీకి వెళ్లనని, దీంతో తన చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బాధపడుతోంది. ఈ విషయం డీన్కు, ఉద్యోగికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ గారు, సంబంధిత విద్యాశాఖాధికారులు ఈ విషయంపై ఎంక్వయిరీ వేసి వెంటనే సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నీచ ఉద్యోగుల వల్ల కనీసం ఆడపిల్లలు చదువకోలేకపోతున్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**గుంటూరు ఈస్ట్ క్రైం, మేజర్ న్యూస్ :** ఐనాయకచవితి సందర్బంగా ఆయా ప్రాంతాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని పాత గుంటూరు సి ఐ వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం పాత గుంటూరు పోలీసు స్టేషన్లో విగ్రహ ఉత్సవ కమిటీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ ప్రసాద్ పలు సూచనలు, సలహాలు చేశారు. వినాయక చవితి సందర్భముగా వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులు తప్పని సరిగా పోలీసులు ఆదేశించిన నియమ, నిబంధనలను పాటించాల్సి ఉందన్నారు. వినాయకుని విగ్రహాలు నిలువడానికి స్థానికులు (కమిటి) తప్పని సరిగా పోలీసుల అనుమతి పొందాలని, విగ్రహాలు నిలుపడానికి వివాదస్పద స్థలాలు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించు విధముగా ఉండే స్థలాలను ఎంచుకొనరాదన్నారు. వినాయక విగ్రహాలకు నిర్వాహకులే తగిన భద్రత కల్పించుకోవాలని, రాత్రింబవళ్ళు తప్పనిసరిగా నలుగురికి తక్కువ కాకుండా విగ్రహ రక్షణ కొరకు ఉండాలన్నారు. ఈ ఎవరైనా బలవంతపు వసూళ్ళకు పా ల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వినాయక విగ్రహాల వద్దగాని, లేదా నిమజ్జనం రోజున గాని ఎలాంటి డ్యాన్స్ ప్రోగ్రాములు నిర్వహించకూడదన్నారు. వినాయక విగ్రహాల వద్ద గాని, నిమజ్జనం రోజున గాని ఎలాంటి రంగులు ఇతరులపై చల్లరాదు. టపాకాయలు కాల్చరాదని, నిమజ్జనం వీలైనంత వరకు చీకటి పడకముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిమజ్జనానికి పోయేటపుడు ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మైక్ పర్మీషన్ కూడా తప్పకుండా తీసుకకోవాలని ఆయన పేర్కొన్నారు. పర్మిషన్లో ఉన్న నిబంధనలను తప్పని సరిగా పాటించాలని %షఐ% వెంకట ప్రసాద్ వివరించారు. విగ్రహాల వద్ద బాక్స్ టైపు సౌండ్ బాక్సును మాత్రమే వాడవలని, మసీదుల సమీపములో విగ్రహ ప్రతిష్ట చేయువారు నమాజు జరుగు సందర్భములో సౌండ్ తక్కువగా ఉంచాలన్నారు. విగ్రహాల వద్ద నిమజ్జనం ఊరేగింపు సమయంలో కొత్తవారు గాని, అనుమానిత వస్తువులు గాని ఉన్నచో వెంటనే సమీపంలో ఉన్న పోలీస్ అధికారులకు తెలియచేయాలని తెలిపారు. వినాయక విగ్రహాల వద్ద, నిమజ్జనం వెళ్ళేటపుడు భక్తులు మత్తు పదార్థములు సేవించి ఉండరాదు. ఇందుకు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వదంతులను, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైనచో వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. విగ్రహాల వద్ద కార్యక్రమాలను రాత్రి 11.00 గంటకు పూర్తి చేసి ముగించాలాన్నారు. విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని తాత్కాలికంగా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేసుకునేటపుడు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బంగారు మరియు విలువైన ఆభరణములను ధరించు వచ్చు మహిళలకు తగు జాగ్రత్తలు తీసుకొమ్మని మరియు యింటికి తాళం వేసి అందరూ ఒకేసారి నిగ్రహాల వద్దకు రాకుండా, ఇంటిలో ఎవరినైనా" ఉంచి రావలసిందిగా మైకు ద్వారా పదేపదే భక్తులకు విజ్ఞప్తి చేసి విగ్రహ కమిటి వాలంటీర్లను బంగారు ఆభరణాలను ధరించి వచ్చు మహిళలపై నిఘా ఉంచి, ఎలాంటి దొంగతనాలు జరుగకుండా చూదాలన్నారు. ఆడ దొంగలు ఉన్నారు కాబట్టి ఈ విషయమై భక్తులకు తగు సూచనలు పదే పదే చేయాలన్నారు.

# సమయాన్ని వృథా చేయవద్దు

## – ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి




**వట్టిచెరుకూరు, మేజర్ న్యూస్:** నేటి యువత అధికంగా మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాపై ఆసక్తి చూపుతూ, సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యపై దృష్టి తప్పిపోతుందని ఏపీఎస్పీ బెటాలియన్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లడిగుంట గ్రామంలోని మలినేని లక్ష్మయ్య మహిళల ఇంజినీరింగ్ కళాశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇండక్షన్ ప్రోగ్రామ్ కళాశాల ఆడిటోరియం లో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి బి. రాజ కుమారి మాట్లాడుతూ తాను బాల్యంలో ఒక సాధారణ కుటుంబంలో పుట్టి, క్రమశిక్షణ, నిబద్ధత, లక్ష్య సాధన ద్వారా ఐపీఎస్ ఆఫీసర్గా ఎదిగానని పట్టుద, లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె విద్యార్థులకు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం మంచిదే కానీ దానికి ఆశ్రితులుగా మారకుండా, దానిని మన అభివృద్ధికి ఎలా ఉపయోగించుకోవాలో, ఎలా నేర్చుకోవాలి, అనే విషయాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, ఆ దిశగా నడవాలని ఆమె వారికి సూచించారు. మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ ఈ కాలేజీ ఒక విద్యా గంగ అని ఇక్కడ విద్యార్థులు నైపుణ్యాలు, విలువలు, పరిశోధనా అభిరుచి మరియు ఆచరణాత్మక జ్ఞానం పొందే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులు, స్టార్టప్‌లు, హ్యాకథాన్లు, ఎం.ఎస్.ఎం. ఈ ప్రాజెక్టులు, ఇన్నోవేషన్ ప్రయోగాలు మొదలైన వాటిలో మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయివరకు విజయాలు సాధించారని చెప్పారు. ఇది మా ఫ్యాకల్టీ బలము, మా విద్యా విధాన పటిమకు నిదర్శనం అని వివరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం కళాశాలకు పంపించడమే కాకుండా వారిని నిత్యం గమనిస్తూ, ప్రోత్సహిస్తూ, అవసరమైనప్పుడు సూచనలు చేయాలన్నారు. ఉద్యోగం అనేది చివరి లక్ష్యం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, చక్కటి వ్యక్తిగత జీవనం కోసం విద్య అవసరం అని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితమయ్యే వ్యవస్థ కాదు. ప్రతి విద్యార్థి ఆలోచన విధానాన్ని మారుస్తూ, నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై మానసికంగా ఒత్తిడి పెట్టకుండా, ప్రోత్సహించే శైలి అలవరచుకోవాలని చెప్పారు. ప్రిన్సిపాల్ డా. జె. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి అలవాట్లు, సమయపాలన, నైతిక విలువలు, క్రమశిక్షణ చాలా ముఖ్యమని, చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్-అడ్మిషన్స్ డాక్టర్ పోపూరి రమేష్ బాబు , డీన్ అకాడెమిక్స్ జంపని కిషోర్ బాబు , వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు, ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు మొదటి సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.




# 48 గంటల్లోగా అనధికార కట్టడాలు, లే అవుట్స్, హెూర్డింగ్స్, ట్యాప్ లు తొలగించుకోండి

## – నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార కట్టడాలు, లే అవుట్స్, హెూర్డింగ్స్, ట్యాప్ లు 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి సిబ్బందే తొలగించి, అందుకు అయిన ఖర్చుతో పాటు అపరాధ రుసుం కూడా భాధ్యులకు విధించబడునని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం శారదా కాలనీ, సంజీవయ్య నగర్, కెవిపి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అనధికార కట్టడాలపై పట్టణ ప్రణాళిక అధికారులకు, మిర్చి యార్డ్ పరిసరాల్లో మిర్చి తొడాలు తీసే గూడౌన్లలో కార్మిక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి బాల కార్మికులను గుర్తించి, వారిని స్కూల్స్ ల్లో చేర్చడం, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయడంపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి అధీకృత ప్లాన్ లేదా అనుమతి లేకుండా అనధికార నిర్మాణాలు, లే అవుట్ లు చేసిన వారు 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి అధికారులు తొలగించి, అందుకు అయిన ఖర్చు, అపరాధ రుసుం విధించడం, చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. అలాగే చాలా ప్రాంతాల్లో అనధికార మున్సిపల్ కుళాయిలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, సదరు కుళాయిలను తొలగించుకోవాలన్నారు. అలాగే నగరంలో రోడ్లు, డ్రైన్లు ఆక్రమించుకొని ట్రాఫిక్, మురుగుపారుదలకు సమస్యలు సృష్టిస్తున్నవారు తక్షణమే ఆక్రమణలు తొలగించుకోవాలని, లేకుంటే జిఎంసి పట్టణ ప్రణాళిక అక్రమ ఆక్రమణ దళం తొలగిస్తే జరిగే నష్టానికి ఆక్రమణదారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. వార్డ్ ల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడానికి కార్యాచరణ సిద్దం చేశామని తెలిపారు. మిర్చి యార్డ్ పరిసర ప్రాంతాల్లో మిర్చి తొడాలు తీసే ప్రాంతాల్లో చిన్న పిల్లలను కూడా పనిలో పెట్టుకుంటున్నారని,



బుధవారం కార్మికశాఖ అధికారులతో ఆకస్మికంగా చేపట్టిన తనిఖీల్లో 14 మంది బాలా కార్మికులను గుర్తించామని, మరి కొందరు తమను చూసి వెళ్లారని తెలిపారు. ఆయా బాల కార్మికులను స్కూల్స్ ల్లో చేర్చడం, వారి తల్లిదండ్రులకు తగిన కౌన్సిలింగ్ అందించాలని కార్మికశాఖ అధికారులను ఆదేశించామన్నారు. అలాగే నగరపాలక సంస్థకు ఆస్తి, ఖాళీ స్థల పన్నుబకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పర్యటనలో జాయింట్ లేబర్ కమిషనర్ ఎం. బాలునాయక్, డిప్యూటీ కమిషనర్ ఏ. గాయత్రి దేవి, జిఎంసి ఏసిపి వెంకటేశ్వరరావు, డి ఈఈ వెంకటరమణ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్త మద్యం పాలసీ

**మొదటిపేజి తరువాయి**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న 60-70 బార్లతో పోలిస్తే తగ్గినట్లు సమాచారం, కొత్త పాలసీ కఠిన నిబంధనల వల్ల లైసెన్స్ పొందిన బార్ల సంఖ్య తగ్గింది.

**కొత్త పాలసీ యొక్క కీలక అంశాలు**

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3,736 రిటైల్ ఔట్‌లెట్లు ఏర్పాటు కానున్నాయి, వీటిలో 340 తాటి కల్లు తాగేవారికి కేటాయించబడ్డాయి. పల్నాడు జిల్లాలో ఈ ఔట్‌లెట్లలో ఎక్కువ భాగం తక్కువ ఆల్కహాల్ కంటెంట్ (45.5శాతం ఏబీవీ కంటే తక్కువ) ఉన్న మద్యాన్ని విక్రయించేలా నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 50,000 కంటే తక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో బార్ లైసెన్స్ ఫీజు రూ.35 లక్షలుగా నిర్ణయించారు, ఇది పల్నాడు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు వర్తిస్తుంది.పారదర్శకతను పెంపొందించేందుకు, మద్యం రవాణాలో జీపీఎస్ ట్రాకింగ్, రిటైల్ ఔట్‌లెట్లలో సీసీటీవీ నిఘా వంటి చర్యలను అమలు చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో అక్రమ మద్యం (ఐడీ లిక్కర్) నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ 50కి పైగా గ్రామాల్లో దాడులు నిర్వహించింది, 2025 జనవరి నాటికి జిల్లాను ఐడీ లిక్కర్ రహితంగా ప్రకటించే లక్ష్యంతో పనిచేస్తోంది.

**పల్నాడు జిల్లాలో**

పల్నాడు జిల్లా గతంలో గుంటూరు జిల్లాలో భాగంగా ఉన్న ప్రాంతం, అక్రమ మద్యం వ్యాపారం మరియు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతోంది. 2023-24 గణాంకాల ప్రకారం జిల్లాలో మద్యం వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు 15శాతం పెరిగాయి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో. అక్రమ మద్యం విక్రయాలు గత ఐదేళ్లలో 20శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ నివేదికలు సూచిస్తున్నాయి.కొత్త పాలసీ ద్వారా పల్నాడు జిల్లాలోని 130 మద్యం షాపులలో నాణ్యమైన, తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉన్న పానీయాలను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నారు. బార్ అండ్ రెస్టారెంట్లలో లైసెన్స్ పొందిన సంస్థలు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ యాక్ట్, 1968 ప్రకారం నిర్దేశిత నిబంధనలను పాటించాలి, ఇందులో ఆహారం సర్వ్ చేసేందుకు ట్రేడ్ లైసెన్స్, రెండేళ్ల ఆదాయపన్ను రిటర్న్స్, రూ.3 లక్షల ఈఎండి చెల్లింపు వంటివి ఉన్నాయి.

**ఆర్థిక మరియు సామాజిక ప్రభావం..** గత యాస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యం విక్రయాలు, అధిక ధరల వల్ల రాష్ట్రం రూ.42,762 కోట్ల ఆదాయ నష్టాన్ని చవిచూసింది. కొత్త పాలసీ ద్వారా, రూ.99 ధరలో నాణ్యమైన, తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉన్న మద్యాన్ని పరిచయం చేయడం ద్వారా అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పల్నాడులో ఈ చౌక మద్యం లభ్యత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం వినియోగం తగ్గే అవకాశం ఉంది, అయితే నాణ్యతపై వైఎస్ఆర్‌సీపీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

**సమాజంపై దీర్ఘకాల ప్రభావం...** రాష్ట్రవ్యాప్తంగా మద్యం వినియోగం వల్ల సంవత్సరానికి 3.7శాతం మరణాలు, 3.1శాతం డిసేబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్ (డిఎఎల్‌వై) నష్టం సంభవిస్తున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. పల్నాడు జిల్లాలో మద్యం వల్ల గృహ హింస, ఆర్థిక ఒత్తిడి వంటి సమస్యలు గణనీయంగా ఉన్నాయి. కొత్త పాలసీ ద్వారా ఈ సమస్యలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది . ముఖ్యంగా జిల్లాలోని బార్ అండ్ రెస్టారెంట్లలో కఠిన నిఘా, నాణ్యమైన మద్యం సరఫరా ద్వారా సామాజిక సమస్యలను నియంత్రించే ప్రయత్నం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో 130 మద్యం షాపులు, సుమారు 53 బార్ అండ్ రెస్టారెంట్లతో కొత్త మద్యం పాలసీ అమలు కీలక మార్పులను తీసుకురానుంది. ప్రజారోగ్యం, పారదర్శకత, నాణ్యతా నియంత్రణలను సమతుల్యం చేసే ఈ విధానం, అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టడంలో, ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో విజయవంతమైతే, ఆంధ్రప్రదేశ్ మద్యం నియంత్రణలో ఒక కొత్త ఒరవడిని సృష్టించవచ్చు.

## నైపుణ్యాలతోనే నూతన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం

**మొదటిపేజి తరువాయి**

అనే అంశంపై నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి కి తీసుకెళ్లే దిశగా ఇది మలుపుతిప్పే ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు..**

164 సీట్లను సునామీలా గెలుచుకున్న కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదం తో పరిశ్రమల కోసం ప్రత్యేక క్లస్టర్‌లు రూపొందిస్తున్నట్టు వివరించారు.

**నైపుణ్యం పోర్టల్ సెప్టెంబర్ 1న ప్రారంభం..**

ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యూత్ ను తయారు చేయాలంటే శిక్షణ, గుర్తింపు, మార్కెట్ అనుసంధానం అవసరం. అందుకే సెప్టెంబర్ 1న ప్రత్యేక నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభిస్తున్నాం అని చెప్పారు. ఈ పోర్టల్ ద్వారా యువతను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

**సుజ్లాన్ శిక్షణా కేంద్రాలు ప్రారంభం..**

నా ఛాలెంజ్‌కి స్పందించిన సుజ్లాన్ ఇప్పటికే రెండు శిక్షణా కేంద్రాలు నిర్మించి ప్రారంభించడమే కాకుండా వాటిని కార్యాచరణలోకి తీసుకువచ్చింది అని తెలిపారు. ఇది మిగిలిన ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందని మరిన్ని కంపెనీలను నైపుణ్య శిక్షణా రంగంలో పాలుపంచుకునేలా చూస్తామన్నారు.

# మా దందా మాదే..!. ఎవరైతే మాకేంటి..!!

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** ఇతనికి తోడు జిల్లాలో ఇతర మండలాలకు చెందిన చెందిన రేషన్ మాఫియా డాన్లు చేతులు కలిపినట్టు తెలుస్తోంది. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే పిడి యాక్ట్ ప్రయోగించడంతోపాటు, రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని ముఖ్యమంత్రి దగ్గర నుంచి పౌరసరఫరాల శాఖ మంత్రి వరకు ప్రతి ఒక్కరూ హెచ్చరిస్తున్నా " పేట సీనయ్య రేషన్ డాన్గా మారి జంకూ, బొంకూ లేకుండా నీసిగ్గుగా పేదల పొట్ట కొట్టి ఆ బియ్యంతో సొమ్ము చేసుకుంటున్నాడు. పేటలో ఉన్న తన సొంత బిల్లులో ఈ వ్యాపారం యదేచ్ఛగా సాగిస్తున్నాడు. మిల్లులోకి ఎవరు వచ్చినా సహించేది లేదు దాడికి వెనకాడ బోనని బెదిరిస్తున్నాడు. ప్రతి గ్రామంలో తన అనుచరులను పెట్టి బియ్యం భారీగా సేకరించే పాపాలకు ఒడికట్టి పాపాల భైరవుడిగా అవతారం దాల్చాడు. ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ జెండా భుజాన వేసుకుని.. అక్రమ బియ్యం వ్యాపారంలో కరుడుగట్టిన డాన్ గా చేలామణి అవుతున్నాడు. కొంతమంది రేషన్ డీలర్లు బియ్యాన్ని కార్డుదారులకు ఇవ్వకుండా పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో నల్ల బజారుకు తరలించి విక్రయిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. మూతపడ్డ రైస్ మిల్లులు, పనికిరాని గోడల్ని అద్దెకు తీసుకొని బియ్యాన్ని అక్కడికి తరలించి కాకినాడ, కృష్ణపట్నం, విశాఖ వంటి పోర్టులకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిసింది. చెక్ . పోస్టులను, పోలీసులు, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులను మేనేజ్ చేయడంలో ఇతను దిట్ట. నెలలో పది రోజులు బియ్యం సేకరించే పనిలోనే మునిగితేలుతూ ఉంటాడు. డీలర్ల దగ్గర నుంచి అధికారుల వరకు నోట్లు కట్టబెట్టి వాళ్ళ నోరు మూయించటంలో ఘనపాటిగా నకరికల్లు డాన్ కు పేరు ఉందని చెబుతారు....... అధికార పార్టీ నేతల అండదండలతో పల్నాడు జిల్లా చిలకలూరిపేట నరసరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల్లో రేషన్ బియ్యం జిల్లా సరిహద్దులు దాటి ఎక్స్పోర్ట్ కేంద్రాలకు తరలిపోతోంది. రేషన్ బియ్యాన్ని ఈ ప్రాంతంలో రీసైకిలింగ్ చేసే ఘనులు కూడా ఉన్నారు. వీలైతే ఎక్స్పోర్ట్ కి లేదంటే చౌక ధరల బియ్యాన్ని సన్న బియ్యం గా మార్చి నకిలీ బ్రాండ్ పేరుతో 25 కేజీల గోతాల్లో నింపి అమ్మకాలు చేస్తున్నారు. చిలకలూరిపేట, సత్తెనపల్లి నుంచి పెద్ద మొత్తంలో రేషన్ నల్ల బజారుకు దారి మళ్ళీ పోతున్నా ఏ ఒక్క అధికారి కానీ, రాజకీయ నేతల కానీ, నోరు ఇప్పటం లేదు ముప్పాళ్ళ మండలం నుంచి కూడా కొన్ని బియ్యం అడ్డు అదుపు లేకుండా తరలిపోతున్నాయి. . వైసీపీ నేతలను మించి. అధికార పార్టీ నేతలు రేషన్ బియ్యాన్ని లెక్క లేకుండా విచ్చలవిడిగా నల్ల బజారుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం నిద్రావస్థలో మునిగి తేలుతున్నారు. ఆ రేషన్ మాఫియా తమ జేబులు నింపితే చాలు... అన్నట్లు పల్నాడు ప్రాంతంలో అధికారుల తీరు ఉంది. ఇక్కడ చిలకలూరిపేట సీనయ్య డాన్ రెవెన్యూ,, పౌరసరఫరాల అధికారులకు అందరికీ సుపరిచితుడే అని వార్తలు వస్తున్నాయి.. ఎవరి అండదండలతో రేషన్ మాఫియా పల్నాడు జిల్లాలో చెలరేగిపోతుందో అధికారులకు తెలుసు అనేది వాస్తవం. ఎంత ధైర్యం ఉంటే నకరికల్లు మండలంలోని అక్రమ రేషన్ గోడౌన్లకు బియ్యం పట్టపగలే లారీలు, ఆటోలు తరలి వెళ్తున్నాయంటే చిలకలూరిపేట ప్రాంతంలో రేషన్ మాఫియా ఆగడాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ఇట్టే తెలుసుకోవచ్చు.

**బియ్యం అక్రమ రవాణాను ఆపేదెవరు..!**

పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు నిన్న కుండి పోవడంతో చిలకలూరిపేట దాని పరిసర మండలంలో జరిగే అక్రమ రేషన్ దందాను ఆపేది ఎవరు తెలియడం లేదు.పేదల బియ్యాన్ని బియ్యం వాహనాలు వెంట వెళుతూ కార్డు నుంచి కేజీ రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. ఈ బియ్యాన్ని గోతాల్లోకి మార్చి అనుమానం రాకుండా మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ వీటిని రీసైకిలింగ్ చేసి వేరే గోతాల్లో కి మారుస్తున్నారు. ఇలాంటి మిల్లులు చిలకలూరిపేట, సత్తెనపల్లి, నరసరావుపేట, లో ఉన్నాయి

**పీడీ యాక్టు..** వాస్తవానికి. బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న అక్రమార్కులు, వారి నుంచి వాటిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు మూడు సార్లు పట్టుబడితే పీడీ యాక్టు కింద నమోదు చేయాలి. అక్రమార్కులు రేషన్ బియ్యం పట్టుబడినప్పుడు చాలా తెలివిగా తప్పించుకుంటున్నారు. సత్తెనపల్లి సమీపంలో ఒక రైస్ పై 6 ఫేస్బుక్ కొండలుగా ఉన్నాయి. ఈ మిల్లు యాజమాని పెద్ద ఎత్తున అధికారులకు లంచాలు ఇచ్చి తమ పేర్లు కేసుల్లో లేకుండా చేసుకున్నట్లు తెలిసింది. పట్టుబడిన సమయంలో కూడా తమ పేర్లు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఒకటి, రెండుసార్లు పట్టుబడినప్పుడు సెక్షన్ 6ఎ కింద కేసు నమోదవుతుండడంతో తేలిగ్గానే బయటపడుతున్నారు. మూడోసారి పట్టుపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా జాగ్రత్త పడుతున్నారు. పిడి యాక్ట్ నమోదైన వాళ్ళు వేళ్ళ మీదే లెక్కపెట్టవచ్చు. దీనిని బట్టి చూస్తుంటే ఈ ప్రాంతంలో అక్రమార్కులు ఎంత తెలివిగా తమ దందాను సాగిస్తున్నారో స్పష్టమవుతోంది.

**చాకచక్యంగా..** భారీ ఎత్తున బియ్యం పట్టుబడిన సమయంలో అక్రమార్కులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. అధికారులు పట్టుకున్న బియ్యం రేషన్‌వి కాదంటూ వాదిస్తున్నారు. రేషన్ బియ్యానికి, సాధారణ బియ్యానికి తేడా లేకపోవడంతో అధికారులు కోర్టులో రేషన్ బియ్యాన్ని నిరూపించలేకపోతున్నారు. ఫలితంగా అక్రమార్కులు కేసుల నుంచి బయటపడి మళ్లీ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వ్యాపారులు బియ్యం తరలింపునకు ఉపయోగించే వాహనాలను తమ పేరుపై లేకుండా జాగ్రత్త పడుతున్నారు. వాహనాలను పట్టుకున్న సమయంలో వాహనదారులు తాము రవాణా చేస్తున్నవి రేషన్ బియ్యం అనే విషయం తెలియదంటూ బుకాయిస్తున్నారు. ఇటీవల వాహనాలను కస్టడిలో పెట్టుకోవడానికి పోలీసు స్టేషన్‌లో స్థలం లేదంటూ పోలీసులు సైతం వాటిని స్వాదీనం చేసుకోవడానికి ముందుకు రావడం లేదు. వాహనదారులకు ముప్పేమి లేకపోవడంతో వాహనదారుడికి అదనపు ప్రతిఫలం అందుతోంది.

**వ్యాపారంగా మారిన దందా** చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో సీనయ్య మరి కొందరు రేషన్ బియ్యం దందాను ఒక వ్యాపారంగా మార్చుకున్నారు. లబ్ధిదారుల నుంచి ఉచిత బియ్యం సేకరణకు అక్రమార్కులు గ్రామాల్లో ఏకంగా ఏజెంట్లనే నియమించుకుంటున్నారు. సేకరించిన బియ్యాన్ని రహస్య ప్రాంతాల్లో నిల్వచేసి అదనుచూసి పోలీసులు, పౌరసరఫరాల అధికారుల కళ్లు కప్పి లారీలు, వ్యాన్లలో తరలిస్తున్నారు. మహారాష్ట్రలో మన బియ్యానికి మంచి డిమాండ్ ఉంది. రూ.18నుంచి రూ.25వరకు ధర పలుకుతోంది. ఇక్కడి డాన్ లు. జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో రేషన్‌కార్డుదారుల నుంచి కిలోకు రూ.8కు కొని లారీలకు లారీలు రాత్రికి రాత్రే సరిహద్దులు దాటిస్తున్నారు. ఒక లారీ లోడు బియ్యాన్ని ఆవతల వైపు దాటిస్తే రూ.3 లక్షలు వచ్చినట్లే. పెద్ద మొత్తంలో జేబులు నిండుతుండడంతో వారు దీనిని బంగారు గుడ్లు పెట్టే బాతులా భావిస్తున్నారు

**అక్రమార్కులపై 6ఎ సెక్షన్ కేసులతో సరి**

బియ్యం అక్రమాకుల పైపీడీయాక్ట్ నమోదు చేయకుండా పౌరసరఫరాలు, రెవెన్యూ, అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పలు దఫాలు అక్రమ బియ్యం వ్యాపారం చేస్తూ పట్టుబడిన ఇలాంటి వారిపై కేవలం 6%ఖ% కేసులతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఈ కేసులను లెక్కచేయని మాఫియా బ్యాచ్ మళ్లీ ఇదే పందాలు అక్రమ రేషన్ వ్యాపారానికి తెర తీస్తున్నారు. రేషన్ మాఫియా పై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి అవకాశం ఉన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.

**ఇదే అలుసుగా తీసుకుంటున్న అక్రమార్కులు**

జిల్లాలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగిస్తున్నారు పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, ఎడ్లపాడు, నాదెండ్ల మండలాలకు అధిపతిగా ఉన్న సీనయ్య అనే డాన్ ఏమాత్రం లెక్క చేయటం లేదు. అదేమంటే పెద్ద ఎత్తున బెదిరింపులకు పాల్పడుతున్నారు. పత్రికలో కథనాలు వస్తే ఇంకా రాసుకోండి... మీ చేతనైంది చేసుకోండి .. అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

**తెలిసినా పట్టించుకోని అధికారులు**

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి ప్రాంతాలనుండి బియ్యాన్ని చిలకలూరిపేట తరలించి ఎగుమతి కేంద్రాలకు పంపుతున్నారు. అక్రమంగా బియ్యం తరలిపోతున్నాయనే. విషయం పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులకు తెలిసినా నా మాత్రం దాడులు కూడా చేయటం లేదు దీంతో ఉచిత బియ్యం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. తమకు పడే శిక్ష తక్కువగా ఉండడంతో ఉచిత బియ్యం అక్రమ రవాణాదారులు అంతకంతకూ చెలరేగిపోతున్నారు. నిర్భయంగా బియ్యాన్ని పక్కదారి పట్టించి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను ఇంతగా సాగుతున్న ఎందుకు అదుపు చేయలేకపోతున్నారు? చట్టంలో సరైన శిక్షలు లేకపోవడంతో రేషన్ దందా పెరిగిపోతుంది తప్ప తగ్గటం లేదు. ఇందుకు కారణం శిక్షలంటే భయం లేకనా? కాదు.. పెట్టే కేసులు బలహీనంగా ఉండడం. పడే శిక్షలు తక్కువ ఉండడం ప్రధాన కారణం.గా ఉంది. దీంతో పాటు పల్నాడు జిల్లా వ్యాప్తంగా కూడా ఈ దందా నిర్వహించే అక్రమార్కుల సంఖ్య కూడా పెరుగుతోంది. కేసులంటే వారికి భయం లేదన్న విషయం స్పష్టమవుతోంది.

**సెక్షన్ 6ఎ కింద కేసులు..** రూ.కోట్లు గడిస్తున్న అక్రమార్కులు కేసులకు కూడా భయపడటం లేదు. చౌక బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రయోగిస్తున్న 6ఎ కేసులు పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న అధికారులు, టాస్క్‌ఫోర్సు పోలీసులు.. వారిపై అత్యవసర సరుకుల చట్టం 1955లోని 6ఎ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. ఈ సెక్షన్ కింద శిక్షలు స్వల్పంగా ఉండడంతో యథేచ్ఛగా తమ దందాను కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఈ ఐదేళ్లలో పల్నాడు జిల్లాలో సుమారు 150 మందిపై 6ఎ కేసులు నమోదు చేసి వందలాది క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యం భారీమొత్తంలో ఉంటే పౌరసరఫరాల గోదాముకు, తక్కువ మొత్తం ఉంటే సమీపంలోని రేషన్ దుకాణాలకు అప్పగించి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. స్వాదీనం చేసుకున్న వాహనాలను. ఎలా విడిచి పెడుతున్నారో తెలియడం లేదు.

**శిక్షలు ఇలా..** రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులపై అత్యవసర సరుకుల చట్టంలోని 6ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తున్నారు. చట్టంలో ఈ సెక్షన్ కింద అక్రమార్కులపై జరిమానా, శిక్షలను నిర్దేశిస్తోంది. మొదటిసారి అక్రమంగా సరుకులు తరలిస్తే వారికి మూడు నెలల నుంచి ఏడేళ్ల వరకు శిక్ష విధించే అవకాశం ఉంది. జైలు శిక్షతో పాటు జరిమానా విధించవచ్చు. రెండోసారి పట్టుబడితే ఆరు నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించడంతో పాటు జరిమానా విధించవచ్చు. అక్రమ వ్యాపారానికి అవకాశం కల్పించిన, ప్రేరేపించినా శిక్షించే అవకాశం ఉంది. పట్టుబడిన సరుకును సక్రమమే అంటూ లెక్కలు చేపించే ప్రయత్నం చేసిన వారికి స ఐతం శిక్ష ఉంటుంది. రైస్‌మిల్లర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసిన కస్టమ్ రైస్‌కు తరలించినట్టు రుజువైన పక్షంలో ఐదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

# రసాయన పురుగు మందుల వినియోగం తగ్గించాలి







**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్ర పాడు , మోరంపూడి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విజయబాబు పాల్గొని మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా మినుములు (టిబిజి 104)చిరు సంచులు పంపిణీ చేశారు. రసాయన పురుగుమందుల వినియోగం తగ్గించుకోవాలని ,వినియోగం తగ్గించేందుకు పంటలకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు .,పసుపు రంగు, జిగురు ఆటలు, లింగాకర్షక బుట్టలు ,నీమాస్త్రం గురించి డెమో పద్ధతిలో తెలియచేశారు. జీవన ఎరువులు, బ్యాక్టీరియా మరియు పొటాషియం విడుదల చేస్తే బ్యాక్టీరియా ద్రవరూప జీవన ఎరువులు పంపిణీ చేసి ఉపయోగించే విధానాల గురించి వివరించారు. ఈ జీవన ఎరువు లు వాడి రసాయని ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని తెలిపారు .తదుపరి క్షేత్ర సందర్శనలో భాగంగా కందపై రున పరిశీలించి తగు. సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేవేంద్రపాడు గ్రామ సర్పంచ్ పి . మేరమ్మ ఎంపీటీసీ కే . మధుబాబు వాసిరెడ్డి శ్రీనివాసరావు కే, వాసు బాబు ,వై . మల్లేశ్వరరావు ,శంకర్ ,ఏఈఓ ప్రజ్ఞాన్ బాబు, విహెచ్ఎ రాజేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి కే . శ్రీనివాసరావు ఏపీ సీ. ఎన్ ఎఫ్ సిబ్బంది ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు

### – నలుగురు నిందితుల అరెస్ట్



**తెనాలి, మేజర్ న్యూస్ :** బ్రతికున్న వ్యక్తి మరణించినట్లు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఆస్తిని కాజేసి అమ్ముకున్న సంఘటన తెనాలి మండల పరిధిలోని బుర్రిపాలెంలో చోటుచేసుకుంది. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ బి జనార్దనరావు సంఘటన వివరాలను వెల్లడించారు. చీటింగ్, ఫోర్జరీచేసి నేరానికి పాల్పడ్డ ఆ నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. రూరల్ మండల గ్రామం బుర్రిపాలెంలోని కోలపల్లి నరేష్.. తన మేనత్త గాజుల బసవపూర్ణ కుమారి బతికుండగానే చనిపోయినట్లుగా డెత్ సర్టిఫికెట్ మరియు ఫేక్ ఓటర్ కార్డు సృష్టించారు. మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్ బిల్డింగులు 9వ నెంబర్ షాపులో మీ సేవ నిర్వహిస్తున్న శివన్నారాయణ అనే వ్యక్తి ద్వారా ఈ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, డాక్యుమెంట్ రైటర్ గా ఉన్న తిరుపతి మరియదాస్ తో కలిసి ఆ పొలాన్ని వేరొకరికి అమ్మించి సొమ్ము చేసుకున్నారు. తెనాలికి చెందిన వ్యక్తులకు మార్చి మార్చి ఐదు రిజిస్ట్రేషన్ ల ద్వారా అమ్ముకుని సుమారు రూ. 55 లక్షలు సొమ్ము చేసుకున్నారు. డాక్యుమెంట్ రైటర్ మరియదాసు గతంలో రేపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేశాడని అక్కడ కూడా అవినీతికి పాల్పడడంతో కేసు నమోదైందని తెలిపారు. మీ సేవా నిర్వాహకులు శివన్నారాయణ గతంలో ఇటువంటి కేసులు ఉన్నాయని చెప్పారు. తప్పుడు డెత్ సర్టిఫికెట్లు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు తయారు చేసి ఇంతకు ముందు కూడా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడ్డారని డిఎస్పి జనార్దన రావు తెలిపారు దీనికి ఉపయోగించిన లాప్టాప్, కలర్ ప్రింటర్ ని స్వాధీనం చేసుకున్నామని నలుగురిని కోర్టుకి హాజరు పరుస్తున్నట్లు డిఎస్పి జనార్దన్ రావు తెలిపారు ఈ సమావేశంలో రూరల్ సీఐ ఉమేష్, ఎస్. ఐ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

# రబీ కాలానికి వరి పంట సాగుకి సాగర్ నీరు విడుదల చేయడం సాధ్యం కాదు

### – జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్. ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కలిసి వ్యవసాయ శాఖకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారులకు జిల్లా వ్యవసాయ అధికారితో పాటు ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి రైతులకు సమాయత్తం చేయుటకు వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించి సమీక్ష సమావేశంలో చర్చించారు. జిల్లావ్యాప్తంగా వర్షపాతం నమోదు, సాధారణ పంట సాగు విస్తీర్ణం, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎరువుల లభ్యత, కౌలుదారు హక్కు పత్రములు, కౌలు రైతులకు పంట రుణములు పంపిణీ మొదలైన కార్యక్రమాల పై వ్యవసాయ అధికారులని సమీక్షించడం జరిగినది. ఈ ఖరీఫ్ సీజన్లో పొగాకు పంట సాగుని పూర్తిగా నిషేధించాలని మరియు రబీ కాలానికి వరి పంట సాగుకి సాగర్ నీరు విడుదల చేయడం సాధ్య పడదని, రైతులకి వ్యవసాయ అధికారులు, గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకులు తెలియచేయాలని ఆదేశించడం జరిగింది. ఆగస్టు నెలలో వివిధ పంటల సాగు విస్తీర్ణం పెరుగు తున్నందున వాటికి సరిపడా ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి 10రోజులకి ప్రవేట్ రిటైల్ డీలర్ షాపులని తనిఖీ చేయాలని సూచనలు జారీ చేశారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మరియు వ్యవసాయ అధికారులు క్రమం తప్పకుండా ప్రతి రోజు ఉదయం రైతులకి ఫీల్డ్ లెవల్లో అందుబాటులో ఉండవలెనని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారులు రైతులకి తగిన సూచనలు సలహాలు అందజేస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్ట వలెనని, రైతు వారీగా ప్రత్యామ్నాయ పంటలు సాగు వివరాలను సేకరించాలని తెలియ జేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకి సకాలంలో విత్తనములు ఎరువులు,పురుగు మందులు అందజేసే ప్రణాళిక లు రూపొందించు కొని, రైతులకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్దర్ వర్ధంతి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి నిర్వహించారు. దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ గద్దర్ తన జీవితాంతం ఆదివాసీల హక్కుల కోసం, రైతు కూలీల కోసం, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన గళాన్ని పాటల రూపంలో వినిపించారన్నారు. తన బ్యాంకు ఉద్యోగాన్ని కూడా వదిలేసి, పేద ప్రజల కోసం దండకారణ్యంలో, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కుల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ,దళిత మహాసభ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విప్లవ నివాళులు అర్పించారు. ఇదే క్రమంలో గుంటూరు జిల్లా, చుండూరు గ్రామంలో 34 సంవత్సరాల క్రితం అగ్రవర్ణ భూస్వాముల అమానుషమైన అనాగరికమైన దాడిలో చనిపోయిన ఎనిమిది మంది దళితుల ఆత్మకు శాంతి చేకూరాలని, చుండూరు కేసులో దోషులైన అగ్రవర్ణ భూస్వాములకు, ఈ రాష్ట్రంలో గాని, ఈ దేశంలో గాని, ఏ విధమైనటువంటి శిక్షలు విధించకుండా,న్యాయాన్ని అపహాస్యం చేయడం జరిగిందని, కావున ప్రభుత్వాలు చుండూరు దోషులకు శిక్ష పడేవిధంగా చూడాలని, దళిత మహాసభ, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరబండి ఆంథోనీ, పిసిసి కార్యదర్శి మాధం శెట్టి వేదాద్రి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పాల్ రాజు, పోతల సంగీతరావు, హైదర్ ఆలీ, మస్తాన్ వలి, కోటపాటి సాంబశివరావు, సిద్దెల మోహన్ రావు, మంగళ పూరి శంకర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ పై దాడి దారుణం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం నల్లగొండ వారి పల్లె గ్రామంలో వైయస్సార్ సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ రాజగోళ్ళ రమేష్ యాదవ్, వేల్పుల రాముల పై దాడిని రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రాజారపు శివనాగేశ్వరరావు ఖండించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి గుండాలు పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికల నేపథ్యంలో ప్రచారం చేయకుండా టీడీపీ మూకలు దాడులు చేసి భయానికి వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. టిడిపి ఓటమి భయంతోనే ఈ దాడులు చేస్తున్నారని ఈ దాడులు మానుకోకపోతే ప్రజలే మీకు భవిష్యత్తులో బుద్ధి చెప్తారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా డబ్బు మందు ఏరులై పారిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ అన్యాయంగా గెలిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ దాడి రమేష్ యాదవ్ పై జరిగిన దాడిగా మాత్రమే కాకుండా యావత్ బిసి కులాలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మౌలాలి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గోరంట్ల తిరుమలరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, ఒరికల్లు కోటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, లోకమాధవ, గంట ఏసుబాబు, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ పై దుష్ప్రచారాన్ని ఖండించండి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహమ్మద్ పై వైసీపీ పేటియం బ్యాచ్ ఏ ఐ మార్ఫింగ్ వీడియోలు పెట్టి దుష్ప్రచారం చేయటాన్ని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరీముల్లా తీవ్రంగా ఖండించారు. 20 సంవత్సరాల తరువాత గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జండాను రేపరేపలాడించిన నసీర్ అహమ్మద్, గెలిచిన నాటినుండి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ పార్టీలకు అతీతంగా ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారి సమస్యలను తీరుస్తూ, అభివృద్ధిలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సొంత తల్లి, చెల్లినే తన అనుచరులతో దుష్ప్రచారం చేయించిన సైకో జగన్ కు... శాసన సభ్యులుగా, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గా, అసెంబ్లీ ముస్లిం కమిటీ చైర్మన్‌గా తన బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలలో మమేకమై మంచి పేరున్న నాయకునిగా ఎదుగుతున్న ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్‌ను టార్గెట్ చేసి తన పేటియం బ్యాచ్‌తో ఫేక్ వీడియోలు సృష్టించి, ఒక ముస్లిం ఎమ్మెల్యేను బి,సి మహిళను కించ పరిచే విధంగా వ్యక్తిత్వ హననం చేస్తున్న జగన్ పేటియం బ్యాచ్ కు ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. ఒక ముస్లిం ఎమ్మెల్యే గా గెలిచి అంకిత భావంతో పనిచేస్తూ గుంటూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలనే తపనతో ఉన్న నసీర్ అహమ్మద్ పై వైసీపీ వారు లేని పోనీ అసత్యప్రచారాలు, ఫేక్ వీడియో లు చేస్తే ముస్లింలు చూస్తూ ఊరుకోరని కరీముల్లా హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సర్వీస్ చార్జీల బకాయిలు వెంటనే చెల్లించాలి

### – రూ. 36 కోట్లు సర్వీస్ చార్జీలు బకాయిలున్నాయి
### – నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీల బకాయిలు చెల్లించాలని, బకాయి నోటీసులు ఇప్పటికే అందించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో సర్వీస్ చార్జీల వసూళ్లపై అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్కంటాక్స్, మిలటరీ, నెహ్రూ యువ కేంద్రం, స్పైసెస్ బోర్డ్, సిటిఆర్ఐ స్టేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు 141 అసెస్మెంట్ల ద్వారా షుమారు రూ. 36 కోట్లు సర్వీస్ చార్జీలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిల చెల్లింపు కోసం జిఎంసి రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా షెడ్యూల్ కేటాయించాలని అదనపు కమిషనర్ తెలిపారు. ఆయా సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు ఇచ్చామని, అందులో ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన వాటిని రీ అసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్. శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన ప్రజా నాయకురాలు గళ్ళా మాధవి

**– జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్ :** తన మీద ఎంతో నమ్మకంతో , విశ్వాసంతో రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ప్రతీ క్షణం ప్రజలతో మమేకమవుతూ ఎంతో కష్టపడుతున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ ల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటి సంవత్సరంలోనే సమర్ధవఃంతమైన ప్రజా నాయకురాలిగా గళ్ళా మాధవి వినుతికెక్కారని కొనియాడారు. బుధవారం గళ్ళా మాధవి పుట్టినరోజు సందర్బంగా 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు చింతకాయల వెంకట సాయి ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గెలిచిన క్షణం నుంచి ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ఇటు నగరాభివృద్ధి , అటు సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నారన్నారు. పదిహేను నెలల కాలంలోనే నియోజకవర్గం పరిధిలో వంద కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం గళ్ళా మాధవి సమర్ధవంతమైన నాయకత్వానికి నిదర్శనమన్నారు. అనతికాలంలోనే ఎవరూ ఊహించని స్థాయిలో అప్రహిటతంగా రాజకీయంగా దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో పాటూ... భగవంతుని ఆశీర్వాదాలు సదా గళ్ళా మాధవికి ఉండాలని ఆ దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆళ్ళ హరి తెలిపారు. తొలుత శ్రీనివాసరావుతోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గళ్ళా మాధవి దంపతుల పేరు మీద స్వామి వారికీ ప్రత్యేక అర్చన చేసారు. అనంతరం 60 అడుగుల రోడ్డు పీర్లచావిడి సెంటర్లో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కూటమి నేతలు చింతకాయల నరసింహారావు, షేక్ నాగూర్ వలి,యర్రిబోయిన శ్రీనివాసరావు, మాబు సుభాని, షేక్ సుభాని , బీజేపీ బాబు, బద్రి నాగలక్ష్మి,వేముల పేరయ్య,లక్ష్మణ బాషా,గొట్టిపాటి రమేష్, షేక్ అబ్దుల్ కరీం,గంధం బాబ్జి , సుగ్గాల నగేష్ బాబు, బద్రిశెట్టి రాంబాబు, మల్లవరపు శ్రీధర్, కోలా మల్లికార్జునరావు, షేక్ అఖిల్, అడపా సుందరరావు, అనిమిశెట్టి రాజ్య లక్ష్మి, నెల్లూరు శ్రీనివాసరావు,దేశిబోయిన పోతురాజు, కొర్రపాటి శివ కుమార్, షేక్ అబ్దుల్ జిలానీ, షేక్ మస్తాన్ వలి, స్టూడియో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి చేసిన పాపాలు కుప్పలుగా పేరుకుపోయాయి

**– ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

గత వైసిపి ప్రభుత్వం హయాంలో చేసిన పాపాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం రాత్రి నరసరావుపేట మండలంలోని ఎలమంద పంచాయతీ చివారు గ్రామాలైన చీకటి కాలనీ, శ్రీనివాస గిరిజన కాలనీలలో జరిగిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ కూడా పాల్గొన్నారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో సూపర్ సిక్స్ హామీలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



శ్రీనివాస్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలను గుర్తు చేశారు. వారి పాపాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వం కుల, మత భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని, నరసరావుపేటలోని 9 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వ, స్వచ్ఛంద సహకారంతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, పెన్నులు, హాస్టళ్లలో ఫ్యాన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పెద్ద తురకపాలెంలోని ట్రావెల్ వెల్ఫేర్ హాస్టల్లో అనేక సదుపాయాలు కల్పించడం వల్ల 250 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. అదే విధంగా మంత్రి నారా లోకేష్‌గురించి ప్రస్తావిస్తూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఉత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. ఈ సంవత్సరం పదో తరగతి, ఇంటర మీడియట్ పరీక్షల్లో 90 శాతానికి పైగా విద్యార్థులు 93% మార్కులతో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ విజయం విద్యారంగంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితమని అన్నారు. ఐటీ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐటీ రంగంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనేక కొత్త ఐటీ కంపెనీలను ఆకర్షించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా కొత్త ప్రాజెక్టులు, శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జర్మనీలో తయారు చేసిన జి. ఈ. ఎం. ఎం. కె – 1 కృత్రిమ చేతులను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రమోట్ చేయడం జరిగింది. స్థానిక గణపతి నగర్‌లోని వి. జె. డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డా. ఎస్. వి. రామ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ అధ్యక్షత వహించగా, పి. డి. జి అన్నే రత్న ప్రభాకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. గతంలో భారత్‌లో మొట్టమొదటి సారిగా జర్మనీ నుంచి దిగుమతి చేసిన ఈ కృత్రిమ చేతులు మంగళగిరి రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు అందించబడ్డాయి. ఇప్పుడు మరలా ఈ అవకాశాన్ని కల్పించడంతో అనేక మంది దివ్యాంగుల జీవితాల్లో మార్పు వస్తుందని నిర్వాహకులు తెలిపారు. డా. రామ్ ప్రసాద్ బ్రోచర్ ఆవిష్కరించి, సోషల్ మీడియా ద్వారా ఈ సమాచారం అవసరమైన వారికి చేరేలా చేయాలని సూచించారు.

**ప్రపంచ శాంతి కోసం ర్యాలీ :**

ఈ సందర్భంగా రోటరీ సభ్యులు, రోటరాక్టర్లు, విద్యార్థులు కలిసి వి. జె. కళాశాల నుండి



శాంతి ర్యాలీ నిర్వహించారు. హిరోషిమా అణు దాడి, పహల్గాం ఉగ్రవాద దాడి లాంటి ఘటనలపై అవగాహన కల్పించేందుకు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ సెక్రటరీ పారెపల్లి నిరంజన్ గుప్తా పర్యవేక్షించారు. అనేక మంది రోటరీ, రోటరాక్ట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలు అమృతంతో సమానం

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. విజయలక్ష్మి**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి అన్నారు. నగరంలోని గణపతి నగర్ యూపీహెచ్సీలో ఈనెల ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు జరుగనున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా యూపీహెచ్సీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎంహెచ్వో డాక్టర్ కె. విజయలక్ష్మి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రావణ్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల ఉపయోగాలపై తల్లులకు అవగాహన కల్పిస్తూ దృశ్యరూపకం ప్రదర్శించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డీఐఓ డాక్టర్ శ్రావణ్ బాబు చేతుల మీదగా తల్లులకు ప్రోటీన్ పౌడర్, పండ్లు, రాగి జావ పంపిణీ చేశారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు చాలా విలువలతో కూడుకున్నవని, బిడ్డ రోగ నిరోధక శక్తికి పనిచేస్తుందన్నారు. పాత కాలంలో ముర్రుపాలను పారబోసేవారని, తల్లిపాల వారోత్సవాల్లో తల్లులకు వాటి పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు తల్లి, బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు అమృతం తో సమానమన్నారు. తల్లి సంరక్షణలో బిడ్డ ఉండాలని ఉద్దేశంతో



మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 6 నెలలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి హాస్పటల్లో బ్రెస్ట్ ఫీడింగ్ కార్నర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన బిడ్డకు మొదటి టీకా తో సమానమన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ దరిచేరదన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి, ఎదుగుదల బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కే సరిత, ఎయిమ్స్ సీఎఫ్ఎం హెచ్ఓడీ డాక్టర్ రాజీవ్, ఎయిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముత్తు వెంకటాచలం, డాక్టర్ సుధీంద్ర, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్స్ రత్నకుమారి, శ్రీదేవి, శ్రీ సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలి




**తెనాలి, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వస్తే ఒక్కరూపాయి కరెంటు చార్జీలు పెంచబోమని నమ్మ బలికి అధికారంలోకి వచ్చిన తర్వాత బాదుడే బాదుడు అని జనం గగ్గోలు పెడుతున్నారని కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి స్మార్ట్ మీటర్ ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొల్లిపర మలంలోని వల్లభాపురం గ్రామ పేరంటాలమ్మ గుడి వద్ద రైతులతో కలిసి ఆయన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. షిరిడి సాయి కంపెనీ జగన్‌కు బినామీ కంపెనీ అని చెప్పి ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వటం సిగ్గుచేటు అన్నారు. ప్రజల మీద ట్రోప్ చార్జీలు పేరుతో సుమారు రూ. 30 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజల మీద వేయటం దుర్మార్గమని ఆయన ఖండించారు. గతంలో డిజిటల్ విద్యుత్తు మీటర్లు బిగించినప్పుడు వినియోగదారు నుండి ఒక్కరూపాయి కూడా వసూలు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం అలానే మీటరు బిగించితే తొమ్మిది వేల నుంచి వేల రూపాయలు ప్రజలపై భారం పడుతుందని ఇది బాదుడే బాదుడు కాదా అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకునే అంతవరకు ఉద్యమం జరుగుతుందని సాంబిరెడ్డి. విద్యుత్ వినియోగదారుల నుండి సంతక సేకరణ చేసి గ్రామ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కేసరి మాధవరెడ్డి, వంగా సాంబిరెడ్డి, అవుతు బిక్షా రెడ్డి, జంగా వీరారెడ్డి, చిలక సుధాకర్, మున్నంగి బోసిరెడ్డి గోపి, తాడిపోయిన శివయ్య, నాగరాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతం



**పెదనందిపాడు : మేజర్ న్యూస్ :** పిల్లలు తక్కువ బరువు తో పుట్టిన, బలహీనంగా ఉన్నా వారికి తల్లి పాలు పట్టించాలని తల్లి పాలు పిల్లలకు అమృతం వంటివని ఐసీడిఎస్ సూపర్ వైజర్ ఎండి జరీనా అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగులపాడు లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జరీనా మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని మరే ఇతర పదార్థాలు నీరు ఇవ్వరాదని చెప్పారు. పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీ లు, బాలింత ల ఇంటికి వెళ్లి వారు చేయాల్సిన పనులు, తీసుకోవాల్సిన పౌష్టికహారం గురుంచి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మెహరున్నిసా బేగం, హెల్త్ ఇనాస్ట్రక్టర్ ఎస్ కె సుజ, ఎంఎల్ హెచ్ పి లావణ్య, ఎఎన్ఎం నజ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13న సత్తెనపల్లిలో జాతీయ లోక్ అదాలత్

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీ రెండవ శనివారం మండల న్యాయ సేవాకమిటీ, సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని న్యాయమూర్తులు తెలిపారు. ఈ లోక్ అదాలత్ నందు సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్కుబౌన్స్ కేసులు, రెవెన్యు కేసులు, ప్రీ– లిటిగేషన్ కేసులు పరిష్కరించబడునని పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకొని 13వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్తెనపల్లి కోర్టులలో పెండింగులో ఉన్న కేసులను రాజి చేసుకోవాలని సత్తెనపల్లి మండల న్యాయసేవా కమిటీ ఛైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ ఒవిజన్) వి. విజయకుమార్ రెడ్డి తెలియజేశారు.

## శారద ఐటిఐ ఇసుకపల్లిలో జరిగే జాబ్‌మేళాను వినియోగించుకోవాలి : పరిశ వెంకటేశ్వరరావు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ . రేపల్లె లోని శారద ఐటిఐ ఇసుక పల్లి లో ఈనెల 12న జరిగే జాబ్ మేళా కార్యక్రమమును వినియోగించుకోవాలని పరి శ వెంకటేశ్వరరావు కోరారు. శారద ఐటిఐ లో జరిగే జాబ్ మేళాలో ఐటిఐ కు సంబంధించి పలు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ,నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెంకటేశ్వరరావు కోరారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో దుగ్గిరాల లోని రైలు పేటలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై పెను భారాలు వేస్తున్నారన్నారు . స్మార్ట్ మీటర్ల బిగించి పేదలపై భారాలు తగదని అన్నారు. స్టాలిన్ మాట్లాడుతూ స్మా స్మార్ట్ మీటర్లు పెట్టడం సరైన చర్య కాదని ప్రభుత్వం పునరా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. సిపిఐ నాయకులు. కరీముల్లా మాట్లాడుతూ విద్యుత్తు కోతలు పెడుతున్నారని ,బిల్లులు అధికంగా వస్తున్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. యోగేశ్వరరావు, వై. బ్రహ్మేశ్వర రావు ,వెంకటేశ్వరమ్మ, ఏ. పాములు ,ఎస్కే. నాగుల్ మీరా, సాంబశివరావు ,తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులు వెలిగించి మృతి వీరులకు నివాళులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** హిరోషిమా డే సందర్భంగా పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వొత్తులు వెలిగించి,మృతి వీరులకు నివాళులర్పించారు. హెచ్ఎం రమణ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌లోని హిరోసీమ నగరంపై అణుబాంబు ప్రయోగించి లిటిల్ బాయ్ అనే బాంబు పేల్చినట్లు తెలిపారు. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. విశ్వశాంతి కోసం అందరూ సహనం,శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.50,000/- విరాళం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు గుంటూరు జిల్లా, మంగళగిరి వాస్తవ్యులు పలగాని నరసింహారావు, శివ నాగేశ్వరమ్మ దంపతులు బుధవారం ఉదయం రూ. 50,000/- లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.



## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**- 38 కంపెనీల ప్రతినిధులు హాజరు కాగా 508 మంది ఉద్యోగాలకు ఎంపిక**
**- మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన యువతీ యువకులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని వీటీజేఎం ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యోగులు హాజరు కాగా ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 508 మందికి ఉద్యోగాలు లభించాయి. నిరుద్యోగ యువతి, యువకుల కోసం డేటా ఎంట్రీ, బి.పి.ఓ, రిటైల్, ఈ కామర్స్, ఆటోమోటివ్, వైద్య ఫార్మసీ, ఎలక్ట్రికల్, బ్యాంకింగ్, హీరో మోటర్స్, మాస్టర్ మైండ్స్, శ్రీరాం ఫైనాన్స్, ఇన్సూరెన్స్, మెడ్ ప్లస్, సాఫ్ట్ వేర్, ముత్తూట్ ఫైనాన్స్ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి-ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్ డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 38 పైగా కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ. 15వేల మొదలుకొని




రూ. 40 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 508 మందిని ఎంపిక చేసి నియామక ఉత్తర్వులు నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ ఎంపిక అయిన యువతీ, యువకులను అభినందించారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతినెల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగజేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ ఆశయానికి అనుగుణంగా యువత నడుచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి డి. దుర్గాబాయి, సీడప్ జేడీయం రాంబాబు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, దుగ్గిరాల మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి పునర్ వైభవం తెచ్చేందుకు కృషి చేయడం అభినందనీయం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట దేవాంగ సంక్షేమ సంఘం, అమరావతి దేవాంగ (చేనేత) సంక్షేమ సంఘం ప్రతినిధులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి పునర్వైభవాన్ని తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకోవడం పట్ల అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ క్షేమ సంఘం (చేనేత) హర్షం వ్యక్తం చేసింది. నగరంలోని కొప్పురావు కాలనీలో గల గౌరవాధ్యక్షులు ఎం. వీర వెంకట సత్యనారాయణ నివాసంలో బుధవారం సంఘ అధ్యక్షుడు బల్ల వెంకటరమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ...చేనేత రంగ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రకటించిన నిర్ణయాల ప్రకారం చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పవర్ లూమ్స్ కు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ , చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్ల త్రిఫ్ట్ ఫండ్ ఇవన్నీ చేనేత కార్మికుల అభివృద్ధికి దోహదపడతాయని, వారి జీవితాల్లో వెలుగులు నింపనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. చేనేత రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యవహరిస్తూ, మంగళగిరి చేనేతను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చేనేత వర్గానికి బలాన్నిస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఊటుకూరి సుబ్రహ్మణ్యస్వామి, మాడిశెట్టి శివశంకరయ్య, అమరావతి దేవాంగ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి అల్లక తాతారావు, కోశాధికారి నమశ్శివాయ, ఇతర ప్రతినిధులు కె. వెంకటేశ్వరరావు, బొమ్మన శ్యాం కుమార్, రాజారావు అచ్చయ్య, బొమ్మన రవికుమార్, రాము, బత్తుల శ్రీను, తేజేశ్వరరావు, లోవరాజు శివ, నూనె లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సహిత విద్య ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట పట్టణం లోని సమగ్ర శిక్ష పల్నాడు జిల్లా డిఇఓ కార్యాలయ ప్రాంగణంలో జిల్లాలో పనిచేస్తున్న సహిత విద్య ఉపాధ్యాయులకు బుధవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారీగా ఈ నెల 18 నుండి 24 వరకు దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ చంద్రకళ ఆర్ రమేష్ బాబు మరియు జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఆర్ సెల్వరాజు పాల్గొన్నారు జిల్లా వ్యాప్తంగా సహిత విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కండ్లగుంట గ్రామంలో పొలం పిలుస్తుంది

**నకరికల్లు మేజర్ న్యూస్ :**
నకరికల్లు మండలంలోని కండ్లగుంట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్లో సాగు చేసిన పంటలన్నిటిని కూడా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈపంట నమోదు చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియపరిచారు. అన్నదాత సుఖీభవ అర్హులుగా ఉండి, లబ్ధిపొందని రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి అన్నదాత సుఖీభవ పోర్టల్ లో గ్రీవెన్స్ పెట్టుకోవాల్సిందిగా రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రావెల లింగయ్య, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె . అఖిల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రైలు కింద పడి బ్రహ్మారెడ్డి అనే యువకుడు ఆత్మహత్య



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**
ఉద్యోగం దొరకక పోవడం తో మనస్తాపం నికి గురై యువకుడు రైలు కిందపడి మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం లింగంపల్లి రైల్వే ట్రాక్ వద్ద చోటు చేసుకుంది. పిడుగురాళ్ల కి చెందిన బ్రహ్మ రెడ్డి సం" 27 లింగంపల్లి రైల్వే పట్టాలపై శవమై కనిపించాడు. ఉద్యోగం కోసం చాలాసార్లు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.?

# పుట్టిన పిల్లాడికి ముర్రు పాలు పట్టించాలి : అనుపమ




**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకూరపాడు గ్రామంలోని 5,6 వార్డులలో బుధవారం ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పర్యటించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు ముర్రుపాలు అందించడం వల్ల జరిగే లాభాలను వివరించారు. సిహెచ్ఓ అనుపమ మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంత అవసరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనూష, సాయి తిరుమల, అంగన్వాడి కార్యకర్త బీవీ సామ్రాజ్యం, స్రవంతి, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

# పనిచేయని ఫోన్ మాకొద్దు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
పనిచేయని ఫోన్లు మాకొద్దని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేశారు. బుధవారం బెల్లంకొండ మండలానికి చెందిన అంగన్వాడి కార్యకర్తలు మండలంలోని తాళ్లూరు లో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఇచ్చారు. సిడిపిఓ అందుబాటులో లేకపోవడంతో ఆమె బల్లపై ఉంచారు. అనంతరం ఆ బృంద ప్రతినిధులు మాట్లాడుతూ లబ్ధిదారుల ఫోటోలు తీ–యాలన్నా ఫోన్లు పనిచేయడం లేదన్నారు. ఒకటికి నాలుగు సార్లు ఫోటో తీయవలసి వస్తుందన్నారు. పాత టెక్నాలజీ ఉండటంతో ఉపయోగపడటం లేదన్నారు. వెంటనే అధునాతన ఫోన్లు ఇవ్వాలని కోరారు. గ్రాట్యుటి కూడా అంగన్వాడీ కార్యకర్తలు ఎప్పుడు ఉద్యోగ విరమణ చేస్తే అప్పుడు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తుల పేరుతో తల్లికి వందనం అంగన్వాడీ కార్యకర్తలకు ఖాతాలలో జమ కాలేదన్నారు. ఉద్యోగులు అయితే ఇతర రంగాల్లో పనిచేసే ఉద్యోగులు లాగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగులమని నెపంతో తెల్ల రేషన్ కార్డులు కూడా సంతానానికి ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరిబాబు, యూనియన్ ప్రతినిధులు విజయలక్ష్మి, శోభ, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం రేషన్ షాపులను తనిఖీ చేసిన ఆర్డీఓ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరంలో వంగర కోటయ్య రేషన్ దుకాణాన్ని పరిశీలించిన గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ఈ సందర్భంగా రేషన్ షాపులోని సరుకులను తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు రిజిస్టర్ ప్రకారమే నిల్వలు ఉన్నాయని ఆయన సందర్భంగా అన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రెవెన్యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పై రివ్యూ నిర్వహించారు ఈ కార్యక్రమాలు తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ సదా స్రవంతి ఆర్ఐ కోటేశ్వరరావు పలు గ్రామాల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు మాకొద్దు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, సంతకాల సేకరణ

**మాచవరం, మేజర్ న్యూస్ :**





స్మార్ట్ మీటర్లు మాకొద్దని విద్యుత్తు ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా మాచవరం మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా మరియు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీశ్వర రెడ్డి మాట్లాడుతూ మాచవరం మండలంలో ప్రజా సంఘాల నాయకులు 120 సంతకాలు సేకరించామని ప్రజా వేదిక ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశా మన్నారు. ప్రజలపై భారాలు మోపే ప్రైవేటీకరణ సంస్కరణలో విద్యుత్తు రంగంలో వ్యతిరే కించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు షేక్ మస్తాన్వలి ఎలిశెట్టి బ్రహ్మనాయుడు గోపిశెట్టి సత్యనారాయణ ఎలిసెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు డిఈఓ నుండి ఎటువంటి ఇబ్బందులు లేవు

**– డీఈవో కార్యాలయం సిబ్బంది వెల్లడి**

**గుంటూరు మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్యలో 'విద్యా శాఖ కార్యాలయంలో గుప్పుమన్న అవినీతి కంపు' గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒకే తీరు, మీరెంత చెప్పినా మేము మారమంతే! మా రూటే సపరేట్ అను వార్తపై గుంటూరు జిల్లా విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది యావత్తు, పై సత్యదూరమైన వార్తను నిర్ద్వందముగా ఖండిస్తున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీసు విషయములు, ఇతర ప్రాధాన్యమైన విషయములను నిర్వహించుటకు కనీసము 60 మంది సిబ్బంది అవసరము. కొంతమంది సిబ్బంది ఇతర క్రొత్త జిల్లాలకు కేటాయించబడినప్పటికీ, పనిలో ఫైల్ డిస్పోసల్ లో జాప్యము నివారించుటకు,పరిపాలనా సౌలభ్యం కొరకు పని సర్దుబాటు చేసే అధికారం నోడల్ అధికారికి ఉంటుందని వెల్లడించారు. ఇందులో ఎటువంటి స్వలాభాపేక్షకు అవకాశం లేదన్నారు. ప్రస్తుత జిల్లా విద్యాశాఖాధికారిణి వారి ఆధ్వర్యములో అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు డి ఈ ఓ సహకారం పూర్తిగా ఉందన్నారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఎప్పుడూ ఎవ్వరినీ పరుష పదజాలముతో వారు మాట్లాడలేదని తెలిపారు. ఈ సంవత్సరము ప్రభుత్వము వారి ఉత్తర్వుల మేరకు నిర్బంధ బదిలీ కావలసిన ఉద్యోగులను ఇతర కార్యాలయమునకు బదిలీ చేయుట జరిగినదని, కార్యాలయ సిబ్బందికి జిల్లా విద్యాశాఖాధికారిణితో ఎటువంటి విభేదములు లేవని వివరించారు. కార్యాలయంలోని అందరము ఒక కుటుంబమువలె పనిచేసుకుంటున్నామని వివరించారు. మాకు డిఈఓ నుండి ఎటువంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేసారు.

# చిరు వ్యాపారులకు తోపుడు బండి, బడ్డీకొట్టు అందజేత

**– మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం టిడ్కోకు చెందిన రాజనాల కోటేశ్వరమ్మకు బడ్డీకొట్టు, నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరుకు చెందిన మండ్రు శివలక్ష్మికి తోపుడు బండి అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టు, తోపుడు బండి అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన బడ్డీకొట్టు, తోపుడు బండి తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా బుధవారం అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు వెంకట్, కొమ్మా సుకుమార్, తాటి వెంకటరావు, గాదె పిచ్చిరెడ్డి, శానం మాణిక్యాలరావు, తాత కోటయ్య, మోదుకూరి రవి, చింకా కోటేశ్వరరావు, జొన్నకూటి శ్రీనివాసరావు, సోమరౌతు శివానాగేశ్వరరావు, దూళిపూడి సీతారామయ్య, బిట్రా మోహనరావు, ఇండ్ల రజిని కొల్లి శ్రీనివాసరావు, పొదిలి హరిబాబు, కాకి మల్లికార్జున, చింతక్రింది గంగాధర్, జంజనం సాంబశివరావు, యస్వంత్, నాగరాజు, పందిరి శ్రీ కన్య, సల లీలావతి తదితరులు పాల్గొన్నారు.





# నిలకడగా ఔట్సోర్సింగ్ ఉద్యోగి దిలీప్ ఆరోగ్యం

**– ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**
మున్సిపల్ అధికారుల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చొప్పర దిలీప్ ఆరోగ్యం నిలకడగా ఉంది. దిలీప్ అధికారుల వేధింపుల కారణంగా మంగళవారం ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తెలిసిందే. దిలీప్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా రక్షిత మంచినీటి పథకం నిర్వహణలో లోపాలు బయటపడుతున్నాయి. అధికారులకు అనుకూలంగా ఉన్నవారికి అందలం అనుకూలంగా లేని వారికి ఇబ్బందులు అన్న రీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రక్షిత మంచినీటి విభాగంలో దాదాపు 8 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రక్షిత మంచినీటి నిర్వహణ ప్రాంగణంలోని గదులలో నిబంధనలకు విరుద్ధంగా నివాసం తమ కుటుంబాలతో నివాసం ఉంటున్నారు. వేరు ఎన్నో ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీరి నుండి అధికారులకు మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నారు. దీంతో అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు తెలుస్తోంది. వాస్తవానికి రక్షిత మంచినీటి పథకం నిర్వహణ వద్ద వాచ్ మెన్ ఉండాల్సి ఉంది. అధికారులు వాచ్ మెన్ నియామకం చేపట్టకపోవడంతో వీరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న దిలీప్ ను బుధవారం సీఐటీయూ రాష్ట్ర నాయకులు కె ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ముత్యాలరావు, ఆశా వర్కర్ల సంఘం నాయకురాలు ధనలక్ష్మి పలువురు నాయకులు పరామర్శించారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై చర్యలు తీసుకుంటారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మీపతి రావు వివరణ కోరగా ఇరువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అక్కడ ఉంటునట్లు ఇటీవలే తెలిసింది. దీనిపై విచారణ జరుపుతున్నాం. విచారించి తప్పక చర్యలు తీసుకుంటాం.

# ద్విచక్ర వాహన చోరీల పై వేర్వేరు ఫిర్యాదులు

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ద్విచక్ర వాహనాల చోరీ సంఘటనలపై మంగళగిరి పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లలో వేర్వేరు ఫిర్యాదులు అందాయి. సేకరించిన వివరాల మేరకు... నగరంలోని హుస్సేన్ కట్టకు చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు అశోక్ ఈనెల ఒకటవ తేదీ సాయంత్రం తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు ఈనెల 2వ తేదీ శనివారం తెల్లవారుజామున నిద్ర లేచి చూసే సరికి ఇంటి ఎదుట తాను పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం కనిపించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికినా ద్విచక్ర వాహనం ఆచూకీ లభించలేదు. తన ద్విచక్ర వాహనం చోరీ ఘటనపై మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు అశోక్ తెలిపారు. అదే విధంగా మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన తాడేకోరు రమేష్ బాబు మంగళవారం రాత్రి తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. బుధవారం ఉదయం నిద్రలేచి చూసే సరికి తన ద్విచక్ర వాహనం మాయమైంది. దీంతో బాధితుడు రమేష్ బాబు తన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పారిపోయినట్లు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# చుండూరు మృత వీరుల వర్ధంతి, గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు


**తెనాలి, మేజర్ న్యూస్ :**
పట్టణ ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనా రిటీ ఐక్య వేదిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధ వారం స్థానిక రైల్వే స్టేషన్ కార్యా లయంలో చుండూరు మృత వీరుల వర్ధంతి, గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఐక్య వేదిక అధ్యక్షులు అక్కిదాసు. కిరణ్ మాట్లాడుతూ నాడు అగ్ర వర్ణాల దాడిలో మరణించిన మృత వీరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే ఉద్యమ సారథి గుమ్మడి విఠల్ రావు (గద్దర్) ద్వితీయ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తన పాటలతో సమాజాన్ని నిరం తరం జాగృతం చేసిన వ్యక్తి గద్దర్ అని కీర్తించారు . కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబాయ్ బాబు, యాతాటి అనిల్, కమాదుల స్వామి, గోపి, కనపర్తి శశి కుమార్, ఉన్నవ సాల్మన్, నల్లగండ్ల రవిచంద్ర, బండ్లమూడి నాని పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారంలో స్వామిత్వ సర్వే

## కూటమి ప్రభుత్వం చురుకైన చర్యలు







**పల్నాడు జిల్లా, మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం చురుకైన చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గ్రామ కంఠాల భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వ సర్వే ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తోంది. పల్నాడు జిల్లాలో ఈ సర్వే ద్వారా గ్రామీణ భూ సమస్యలు గణనీయంగా పరిష్కారమవుతున్నాయి. స్వామిత్వ సర్వే పథకం అధీనంలో గ్రామీణ ప్రాంతాల్లో భూ యాజమాన్య హక్కులను గుర్తించి, డిజిటల్ రికార్డుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. పల్నాడు జిల్లాలో ఈ సర్వే పనులు జోరుగా సాగుతున్నాయి. జిల్లాలోని 28 మండలాల్లో మొత్తం 314 గ్రామాలు ఉండగా, తొలి విడత సర్వే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 200 గ్రామాల్లో పూర్తయింది. ఈ సర్వే ద్వారా సుమారు 1.5 లక్షల ఎకరాల గ్రామ కంఠం భూములు గుర్తించబడ్డాయి, వీటిలో 60శాతం సమస్యలు (సుమారు 90,000 ఎకరాలు) పరిష్కారమయ్యాయి.రెండవ విడత సర్వే ప్రస్తుతం మిగిలిన 114 గ్రామాల్లో ప్రారంభమైంది, ఇందులో 2025 డిసెంబర్ నాటికి మరో 50,000 ఎకరాల భూముల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. ఈ సర్వేలో డ్రోన్ టెక్నాలజీ, జీఐఎస్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నారు, దీనివల్ల భూ రికార్డులు ఖచ్చితంగా, పారదర్శకంగా నమోదవుతున్నాయి.

**సరస్వతి పవర్ భూముల సర్వే**

పల్నాడు జిల్లాలో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన భూ సమస్యలు కూడా ఇటీవల దృష్టిని ఆకర్షించాయి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీ, రెవెన్యూ, పర్యావరణ శాఖల అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సరస్వతి సిమెంట్ యూనిట్‌కు సంబంధించిన భూముల్లో అటవీ భూములు, జల వనరుల వినియోగం, పర్యావరణ అనుమతులపై వివరాలు సేకరించబడ్డాయి. ఈ సర్వే నివేదిక ఆధారంగా సుమారు 500 ఎకరాల భూమికి సంబంధించిన వివాదాలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది, ఇందులో 200 ఎకరాలు ప్రభుత్వ భూములుగా గుర్తించబడ్డాయి.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సాయం**

భూ సమస్యల పరిష్కారంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్ ) కీలకంగా పనిచేస్తోంది. జిల్లాలో గ్రామీణ ప్రజలు తమ ఫిర్యాదులను మండల, డివిజనల్, మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించేందుకు వీలుగా ఈ వ్యవస్థను వికేంద్రీకరించారు. 2025 జూలై నాటికి, జిల్లాలో 3,500 ఫిర్యాదులు స్వీకరించగా వీటిలో 70శాతం (సుమారు 2,450) భూ సమస్యలకు సంబంధించినవి ఉన్నాయి. వీటిలో 1,800 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి, మిగిలినవి రెండవ విడత సర్వేలో పరిగణనలోకి తీసుకోబడుతున్నాయి. ఆన్‌లైన్ ఫిర్యాదు సమర్పణకు టోల్‌ఫ్రీ నంబర్ 1100 సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

**భవిష్యత్తు ప్రణాళికలు...**

సర్వే పనులు సాగుతున్నప్పటికీ కొన్ని గ్రామాల్లో భూ రికార్డుల సరిపడని సమాచారం, అటవీ భూములపై వివాదాలు, స్థానికుల నుంచి సహకారం లేకపోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు, జిల్లా అధికారులు గ్రామసభలు నిర్వహించి, స్థానికులతో సమన్వయం చేస్తున్నారు. 2026 మార్చి నాటికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేసి, 90శాతం భూ సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పల్నాడు జిల్లాలో స్వామిత్వ సర్వే ద్వారా భూ సమస్యల పరిష్కారం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. కూటమి ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ పారదర్శకత, సాంకేతికత వినియోగంతో గ్రామీణ ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ చర్యలు జిల్లాలో భూ యాజమాన్య హక్కులను స్థిరీకరించడమే కాక, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందడుగు వేస్తున్నాయి.

## చేనేత దినోత్సవం పాల్గొననున్న సీఎం



**గుంటూరు, మేజర్ న్యూస్:** మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద ఆగస్టు 7వ తేదిన జరిగే జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నందున అక్కడ చేపడుతున్న ఏర్పాట్లును బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రయాణించే మార్గాలు, వీవర్ శాల సందర్శన, చేనేత కుటుంబాలతో సమావేశమయ్యే ప్రజా వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులతో చర్చించి సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, డీఎస్పీ లు సిహెచ్. శ్రీనివాస్ , రవి కుమార్ , మురళి క్రిష్ణ , రాజా రావు , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు , డిఎఫ్ఓ కే. క్రిష్ణ రెడ్డి , జే.డి హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్ రాజ రావు, ఆర్ అండ్ బి ఏ.ఈ ఎం అరుణ్ కుమార్ , డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మెటిక్ ఆఫీసర్ బిమల్ కుమార్, మంగళగిరి తహశీల్దారు దినేష్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

# మాయాబజార్‌కు మహర్దశ

- రూ.50 లక్షలతో చేపట్టిన రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్
- అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరిన ఎమ్మెల్యే

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులోని మాయాబజార్ దశ తిరిగింది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్దానికి పైగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. రూ.50 లక్షల విలువతో నిర్మాణం చేపట్టిన CC రోడ్డు, డ్రెయిన్ల పనులను ఎమ్మెల్యే నసీర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు 50 ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ఉన్నతంగా ఎదిగిన వారేనని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకుల సహకారంతో మాయాబజార్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వ్యాపార కేంద్రంగా ఉన్న మాయాబజార్ ప్రాంతంలో గతంలో కనీస వసతులు కూడా లేని దయనీయ స్థితి నెలకొందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలతోపాటు మాయాబజార్ అభివృద్ధికి ముందడుగు వేశామని తెలిపారు. ఈ క్రమంలో సుమారు రూ.50 లక్షలతో %జజ% రోడ్డు, డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కొందరు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని, వారంతా ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతంలో అంబులెన్స్ లు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని చెప్పారు. రానున్న మూడేళ్లలో మాయాబజార్ రూపురేఖలు మార్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.



కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకళ్ళ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుల కుద్దూస్, ఎస్ ఎస్ పి జాదా, పెండ్యాల విజయ్ కుమార్, ఫారుక్, ఉస్మాన్, వసంతం శ్రీనివాస్, కోటేశ్వరరావు, ఎం శ్రీను, జండా సుభాని, ఫైమా, కృష్ణా బాజీ, ఫేదాయిత్ తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |